

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 31-07-2026 | సంపుటి - 31 | సంచిక - 67 | రూ : 4 | పేజీలు: 8




## ప్రాజెక్టులకు 'జల'కళ

- కృష్ణా, గోదావరిలో పెరిగిన ప్రవాహాలు
- కడెం ఉద్ధృతితో తెరుచుకున్న ఎల్లంపల్లి గేట్లు
- అక్కడి నుంచి మేడిగడ్డకు 4.65 లక్షల క్యూసెక్కులు
- శ్రీశైలానికి 1.12 లక్షల క్యూసెక్కుల రాక
- శ్రీరామసాగర్‌కు 75,432 క్యూసెక్కుల వరద

హైదరాబాద్: మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కురిసిన వర్షాలకు.. నిజామాబాద్ జిల్లాలో గోదావరిపై ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. రాష్ట్రానికి కీలకమైన ఈ ప్రాజెక్టులోకి 75,432 క్యూసెక్కులు వస్తున్నాయి. దీని నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా... గురువారం సాయంత్రానికి 21.2 టీఎంసీలకు చేరుకుంది. ఈ ప్రాజెక్టు కింద స్టేజ్ 1లో 9.68 లక్షల ఎకరాలు, స్టేజ్ 2లో 4.80 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 14.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టుకు దిగువన ఉన్న ఎల్లంపల్లికీ వరద పోటెత్తుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో కురుస్తున్న వర్షాలతో తరువాయి 2లో

# పంద్రాగస్టు నుంచి కొత్త పింఛన్లు

- అన్ని గ్రామాల్లో తారురోడ్లు, జీపీ భవనాలు ఉండాలి
- తాగునీటి సరఫరాకే తొలి ప్రాధాన్యం
- పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

## అర్హుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలి



హైదరాబాద్: తెలంగాణలో ఆగస్టు 15 నుంచి చేయూత పథకం కింద కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని, అర్హుల గుర్తింపు ప్రక్రియ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులందరికీ ఇవ్వాలని సూచించారు. థలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియా బాధితులకు సైతం మంజూరు చేయాలన్నారు. దివ్యాంగులు మరణిస్తే ఎలాంటి జాప్యం చేయకుండా వారి భార్యలకు తక్షణమే పింఛన్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. గురువారం సీఎం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్కతో కలిసి సమీక్ష నిర్వహించారు. 'అన్ని గ్రామాల్లో తారు రోడ్లు ఉండాలి. గ్రామాలను జనాభా ఆధారంగా ఏ, బీ, సీలుగా వర్గీకరించి పంచాయతీ భవనాలు నిర్మించాలి.

తరువాయి 2లో

## దేశంలో అడుగు పెట్టిన వెంటనే హసీనాను అరెస్ట్ చేస్తాం..

- డిసెంబర్‌లో స్వదేశానికి వెళతానన్న హసీనా
- కోర్టులో లొంగే అవకాశం ఉండకపోవచ్చన్న ఆ దేశ మంత్రి
- హసీనా పాస్‌పోర్టు ఇప్పటికే రద్దు
- 2025లో మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్



స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నట్లు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రకటించిన నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం మరోసారి తన కఠిన వైఖరి వెల్లడించింది. దేశంలో అడుగుపెట్టిన క్షణమే ఆమెను అరెస్ట్ చేస్తామని ఆ దేశ న్యాయశాఖ మంత్రి ఎం.అసదుజ్జమాన్ స్పష్టం చేశారు. చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండదని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌కు చెందిన వార్తా సంస్థ ఏఎఫ్‌పీకి ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో షేక్ హసీనా ఈ ఏడాది డిసెంబర్‌లోగా స్వదేశానికి తిరిగి వెళ్తానని చెప్పారు. తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, హత్య కూడా చేయొచ్చని తెలుసని, అయినా తరువాయి 2లో

## పీఓకేలో పాక్ దమనకాండ..

### 40 మంది మృతిపై బ్రిటన్ తీవ్ర ఆగ్రహం

- శాంతియుత నిరసనకారులపై కాల్పులు జరపడంపై బ్రిటన్ ఎంపీల ఆగ్రహం
- ఈ ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరపాలని డిమాండ్
- కమ్యూనికేషన్లపై నిషేధాన్ని ఎత్తివేయాలని పాక్‌ను కోరిన అమ్నెస్టీ ఇంటర్నేషనల్
- హింసను ఆపి, ఉద్రిక్తతలు తగ్గించాలని అంతర్జాతీయంగా



### పెరుగుతున్న ఒత్తిడి

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో చెలరేగిన హింసపై అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసనకారులపై పాకిస్థాన్ భద్రతా బలగాలు జరిపిన దమనకాండలో 40 మందికి పైగా పౌరులు మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు బ్రిటిష్ పార్లమెంటేరియన్లు, తరువాయి 2లో

## రెండు హెల్త్ సిరప్‌లపై నిషేధం.. తప్పుదోవ పట్టించే ప్రకటనలే కారణం!

- తప్పుదోవ పట్టించే ప్రకటనలపై ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ కఠిన చర్యలు
- ఫోలిన్యూరో సిరప్ తయారీ, అమ్మకాలపై పూర్తి నిషేధం
- న్యూహెర్బ్స్ ట్రూ విటమిన్ అమ్మకాలు వెంటనే నిలిపివేయాలని ఆదేశం
- ఉత్పత్తుల పేర్లు, లేబుల్స్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని వెల్లడి



- వినియోగదారుల ప్రయోజనాల కోసమే ఈ చర్యలని స్పష్టం చేసిన ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ

వినియోగదారులను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇచ్చే ఆహార ఉత్పత్తులపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ) ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో తరువాయి 2లో

## చైనా నుంచి చిప్‌లను కొనొద్దు.. యాపిల్‌కు అమెరికా ఎంపీల లేఖ

- భద్రతా ముప్పు ఉంటుందని ఆందోళన
- ఆగస్టు 21లోగా హామీ ఇవ్వాలని డిమాండ్
- చైనా సంస్థలతో సంబంధాల వివరాలు కోరిన ఎంపీలు
- లేఖపై స్పందించని యాపిల్



2లో

## పేపర్ లీక్ ముఠాలను ఇక సహించేది లేదు..



- పేపర్ లీకులను అరికట్టే సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం
- స్వాగతించిన ప్రధాని నరేంద్ర మోదీ
- పేపర్ లీక్ మాఫియాపై ఇక కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ
- పరీక్షల వ్యవస్థను పటిష్ఠం చేయడానికి సంస్కరణలు చేపట్టినట్లు వెల్లడి
- విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

2లో

# ప్రాజెక్టులకు 'జల'కళ





హైదరాబాద్: మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కురిసిన వర్షాలకు.. నిజామాబాద్ జిల్లాలో గోదావరిపై ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. రాష్ట్రానికి కీలకమైన ఈ ప్రాజెక్టులోకి 75,432 క్యూసెక్కులు వస్తున్నాయి. దీని నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా... గురువారం సాయంత్రానికి 21.2 టీఎంసీలకు చేరుకుంది. ఈ ప్రాజెక్టు కింద స్టేజ్ 1లో 9.68 లక్షల ఎకరాలు, స్టేజ్ 2లో 4.80 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 14.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టుకు దిగువన ఉన్న ఎల్లంపల్లికీ వరద పోటెత్తుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో కురుస్తున్న వర్షాలతో కడెం ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తుండగా గేట్లు తెరిచి 1.90 లక్షల క్యూసెక్కులు గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఈ వరదతోపాటు స్థానికంగానూ కురిసిన వర్షాలతో గురువారం రాత్రికి ఎల్లంపల్లి వద్ద 4.65 లక్షల క్యూస్కెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. అంతే మొత్తాన్ని దిగువన మేడిగడ్డకు విడుదల చేస్తున్నారు. ఎల్లంపల్లి నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా.. 19.70 టీఎంసీలకు నిల్వ చేరింది. ఎల్లంపల్లి నుంచి రాజరాజేశ్వర మధ్య మానేరు జలాశయానికి గురువారం మొదలైన ఎత్తిపోతలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. బుధవారం నంది, గాయత్రి పంపుహౌస్‌లలో నాలుగు మోటార్ల చొప్పున నడిపిస్తూ 12,600 క్యూసెక్కుల చొప్పున నీటిని ఎత్తిపోసిన అధికారులు.. గురువారం నంది పంపుహౌస్‌లో మరో మోటారును ఆన్ చేశారు. దీంతో 15,750 క్యూసెక్కుల ప్రవాహం నంది రిజర్వాయర్లోకి చేరుతోంది. అంతే ప్రవాహాన్ని సొరంగాల ద్వారా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంపుహౌస్‌కు వదులుతున్నారు. గాయత్రి పంపుహౌస్‌లోనూ 5 మోటార్లతో వరదను ఎత్తిపోస్తున్నారు. వరద కాలువ ద్వారా 15,750 క్యూసెక్కుల ప్రవాహం మధ్య మానేరు జలాశయంలోకి చేరుతోంది. ప్రాణహిత నదిలోనూ భారీ ప్రవాహం వస్తుండగా మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ నుంచి 3.31 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే ఇంద్రావతి వరద, స్థానిక ప్రవాహాలు కలిసి జయశంకర్ భూపాపల్లి జిల్లాలోని సమ్మక్క బ్యారేజీ వద్ద 9.36 లక్షల క్యూసెక్కుల ప్రవాహం గోదావరిలో దిగువకు వెళ్తోంది. ములుగు జిల్లాలో తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని టేకులగూడెం సమీప రేగుమాకుగండిపై వరద నీరు చేరడంతో హైదరాబాద్ భూపాలపట్నం 163వ నంబరు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం ఉప్పొంగుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు 28.70 అడుగులకు నీటి మట్టం చేరింది. ఇక్కడ 3.97 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది. ప్రాణహిత, ఇంద్రావతి వైపు నుంచి వస్తున్న వరద సరళిని బట్టి ఇక్కడ ప్రమాద స్థాయికి నీటిమట్టం చేరుకునే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ కృష్ణా ప్రాజెక్టులైన కర్ణాటకలోని ఆలమట్టికి 83 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా దిగువకు 97 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్‌కు 95 వేల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 1.09 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. తెలంగాణలో కృష్ణా నదిపై మొదటి ప్రాజెక్టు జూరాల వద్ద గురువారం రాత్రికి 1.04 లక్షల క్యూసెక్కుల వరద నమోదవుతుండగా దిగువకు 1.09 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. శ్రీశైలం వద్ద 1.12 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. ఈ జలాశయం నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి నిల్వ 46.82 టీఎంసీలకు చేరింది. శ్రీశైలం వెనుక జలాల ఆధారంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని మొదటి దశ పంప్‌హౌస్ నుంచి ఎల్లూరు జలాశయంలోకి 1,600 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు. జూరాల వెనుక జలాల ఆధారంగా నడిచే పథకాల్లోనూ ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి.

## పంద్రాగస్టు నుంచి కొత్త పింఛన్లు

హైదరాబాద్: తెలంగాణలో ఆగస్టు 15 నుంచి చేయూత పథకం కింద కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని, అర్హుల గుర్తింపు ప్రక్రియ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులందరికీ ఇవ్వాలని సూచించారు. థలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియా బాధితులకు సైతం మంజూరు చేయాలన్నారు. దివ్యాంగులు మరణిస్తే ఎలాంటి జాప్యం చేయకుండా వారి భార్యలకు తక్షణమే పింఛన్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. గురువారం సీఎం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్కతో కలిసి సమీక్ష నిర్వహించారు. 'అన్ని గ్రామాల్లో తారు రోడ్లు ఉండాలి. గ్రామాలను జనాభా ఆధారంగా ఏ, బీ, సీలుగా వర్గీకరించి పంచాయతీ భవనాలు నిర్మించాలి. ఎల్‌నినో నేపథ్యంలో పల్లెల్లో తాగు నీటి సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇవ్వండి. స్థానిక వనరుల ఆధారంగానే తాగు నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందించాలి. దీనిపై గ్రామీణ నీటి సరఫరా, హైదరాబాద్ జలమండలి, నీటి పారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

*** ఇందిరమ్మ చీరలు ఆకట్టుకునే డిజైన్లలో ఉండాలి**

కోటి మంది మహిళలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు పూర్తి నాణ్యతతో, ఆకట్టుకునే డిజైన్లలో ఉండాలి. డిజైన్ల రూపకల్పనకు ఎన్‌ఐఎఫ్‌టీ విద్యార్థులను వినియోగించుకోవాలి. నాణ్యత, రంగుల విషయంలో రాజీపడొద్దు. మండల స్థాయిలో అన్ని శాఖల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను ఎంపీడీవోలు పర్యవేక్షించాలి. ప్రతి 45 రోజులకు మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించాలి. వాటికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలి.

## దేశంలో అడుగు పెట్టిన వెంటనే హసీనాను అరెస్ట్ చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు పిలుస్తున్నందున తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. గత నెలలో ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కూడా ఎన్ని అడ్డంకులు వచ్చినా బంగ్లాదేశ్‌కు వెళతానని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన న్యాయశాఖ మంత్రి, మరణశిక్ష పడిన వ్యక్తిగా హసీనాకు కోర్టులో నేరుగా లొంగిపోయే అవకాశం కూడా దక్కకపోవచ్చని అన్నారు. ఆమె బంగ్లాదేశ్ పౌరురాలిగా స్వదేశానికి వచ్చే హక్కు ఉన్నా, దేశంలోకి ప్రవేశించిన వెంటనే చట్ట ప్రకారం అరెస్ట్ చేస్తామని చెప్పారు. మధ్యంతర ప్రభుత్వం ఇప్పటికే షేక్ హసీనా పాస్‌పోర్టును రద్దు చేసింది. అలాంటప్పుడు ఆమె ఎలా వస్తారన్న ప్రశ్నకు అది ఆమె సమస్యని మంత్రి వ్యాఖ్యానించారు. ఆమె ఎలాంటి మార్గంలో దేశంలోకి వచ్చినా చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. 2024లో విద్యార్థుల ఉద్యమం తర్వాత హసీనా ప్రభుత్వం కూలిపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భారత్‌లో రహస్య ప్రాంతంలో ఉంటున్నారు. 2025లో బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది. అయితే ఈ తీర్పును హసీనా రాజకీయ కక్షసాధింపుగా అభివర్ణించారు. మరోవైపు, ఈ విచారణలో న్యాయపరమైన లోపాలున్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు విమర్శించాయి. హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థన ప్రస్తుతం పరిశీలనలో ఉందని భారత్ తెలిపింది.

## పీఓకేలో పాక్ దమనకాండ.. 40 మంది మృతిపై బ్రిటన్ తీవ్ర ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

మానవ హక్కుల సంస్థలు తీవ్రంగా స్పందించాయి. బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపీ లియామ్ బైర్న్ మాట్లాడుతూ.. పీఓకేలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులు జరపడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. కమ్యూనికేషన్లపై నిషేధం విధించడం, మానవ హక్కులను ఉల్లంఘించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ హింసను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌తో చర్చలు జరపాలని, పాక్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తమ విదేశాంగ శాఖను కోరనున్నట్లు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, కశ్మీరీల హక్కులను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో బ్రిటిష్ ఎంపీ అద్నాన్ హుస్సేన్ ఈ ఘటనను ఒక 'విషాదం'గా అభివర్ణించారు. పాక్ బలగాలు పరిమితికి మించి బలప్రయోగం చేసిన ఘటనపై పూర్తిస్థాయి, స్వతంత్ర, పారదర్శక విచారణ జరగాలని కోరారు. ప్రముఖ మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా పాకిస్థాన్ తీరును తీవ్రంగా విమర్శించింది. నిరసనకారులపై పాక్ చాలా కాలంగా అనుసరిస్తున్న అక్రమ హింసా విధానానికి ఈ ఘటనే నిదర్శనమని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కాలమర్డ్ అన్నారు. పీఓకేలో ఇంటర్నెట్, మొబైల్ సేవలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, మీడియాను, స్వతంత్ర పరిశీలకులను అనుమతించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## రెండు హెల్త్ సిరప్‌లపై నిషేధం.. తప్పుదోవ పట్టించే ప్రకటనలే కారణం!

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా, నిబంధనలను ఉల్లంఘించిన రెండు ఉత్పత్తులపై గురువారం నిషేధం విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. వటవే హెల్త్ కేర్ సంస్థ తయారుచేస్తున్న 'ఫోలిన్యూరో సిరప్ ఫోలినిక్ యాసిడ్ సిరప్' తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయాలపై నిషేధం విధించింది. ఈ సిరప్ పేరులో 'న్యూరో' అనే పదాన్ని చేర్చడంతో పాటు, ప్యాకింగ్‌పై మెదడు చిత్రాన్ని ముద్రించడం ద్వారా ఇది మెదడు, నరాల పనితీరును మెరుగుపరుస్తుందనే తప్పుడు సంకేతాలను పంపిస్తోందని సంస్థ స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఆహార భద్రతా ప్రమాణాల్లో లేని 'న్యూట్రిషనల్ ఫుడ్ సప్లిమెంట్' కేటగిరీ కింద దీనిని వర్గీకరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరో ఘటనలో, గ్లోబల్ హెల్త్‌ఫిట్ రిటైల్ ఇండియా మార్కెట్ చేస్తున్న 'న్యూహెర్బ్స్ ట్రూ విటమిన్' విక్రయాలను సైతం ఎఫ్ఎస్ఎస్ఏఐ నిషేధించింది. 'ట్రూ విటమిన్' అనే వాణిజ్య నామం నిబంధనలకు విరుద్ధంగా ఉందని, ఇది వినియోగదారులను పెడదోవ పట్టించేలా ఉందని స్పష్టం చేసింది. తక్షణమే అమ్మకాలను నిలిపివేయాలని, లేబుల్స్ మరియు ప్రకటనల నుంచి అభ్యంతరకర అంశాలను తొలగించాలని ఆదేశించింది. దీనిపై చేపట్టిన చర్యల నివేదికను 30 రోజుల్లోగా సమర్పించాలని సదరు కంపెనీని ఆదేశించింది. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించింది.

## చైనా నుంచి చిప్‌లను కొనొద్దు.. యాపిల్‌కు అమెరికా ఎంపీల లేఖ

చైనా సెమీకండక్టర్ కంపెనీల నుంచి మెమరీ చిప్‌ల కొనుగోలు చేయాలన్న యాపిల్ యోచనపై అమెరికాలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జాతీయ భద్రత దృష్ట్యా అలాంటి నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని అమెరికా కాంగ్రెస్‌కు చెందిన ద్విపక్ష ఎంపీల బృందం యాపిల్ సీఈవో టిమ్ కుక్‌కు లేఖ రాసింది. చైనా మార్కెట్ కోసం తయారయ్యే ఉత్పత్తుల్లో సైతం చైనా కంపెనీల మెమరీ చిప్‌లను ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. ఒకసారి అలాంటి సరఫరాదారులపై ఆధారపడితే భవిష్యత్తులో దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఉత్పత్తులపై పడే అవకాశం ఉందని హెచ్చరించింది. రిపబ్లికన్ సెనేటర్ జిమ్ బ్యాంక్స్, డెమొక్రటిక్ సెనేటర్ చక్ షూమర్ నేతృత్వంలో ఈ లేఖ పంపించారు. చైనా సంస్థలైన సీఎక్స్ఎంటీ, వైఎంటీసీ నుంచి మెమరీ చిప్‌లను కొనుగోలు చేయవద్దని కోరారు. ఈ రెండు సంస్థలు చైనా సైన్యానికి సహకరిస్తున్న కంపెనీల జాబితాలో ఉన్నాయని అమెరికా రక్షణ శాఖ ఇప్పటికే పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి సంస్థలపై ఆధారపడటం యాపిల్‌కు దూరదృష్టి లేని నిర్ణయమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన వినియోగ ఎలక్ట్రానిక్స్ కంపెనీగా ఉన్న యాపిల్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మెమరీ చిప్‌లకు భారీ డిమాండ్ నెలకొంది. ముఖ్యంగా కృత్రిమ మేధ ఆధారిత సర్వర్లు, పరికరాల తయారీ వేగంగా పెరగడంతో చిప్‌ల కొరత ఏర్పడింది. ఎన్విడియా వంటి సంస్థల డిమాండ్ కూడా పెరగడంతో ధరలు ఎగిశాయి. ఈ ప్రభావంతో యాపిల్ ఇటీవల మ్యాక్, ఐప్యాడ్, హోమ్ డివైస్‌లు, విజన్ ప్రో ఉత్పత్తుల ధరలను పెంచింది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ సరఫరాదారుల కోసం యాపిల్ అన్వేషిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే చైనా మార్కెట్‌కే పరిమితం చేస్తామని చెప్పినా భవిష్యత్తులో అదే చిప్‌లు ఇతర దేశాల్లో విక్రయించే ఉత్పత్తుల్లోకి వచ్చే అవకాశం ఉందని అమెరికా ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. చైనా కంపెనీల నుంచి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గుతుందన్న వాదనను కూడా వారు ప్రశ్నించారు. కొన్ని విశ్లేషణల ప్రకారం సీఎక్స్ఎంటీ చిప్‌ల ధరలు ఇతర కంపెనీల కంటే ఎక్కువగా ఉన్నాయని లేఖలో ప్రస్తావించారు. అందువల్ల భద్రతా ముప్పును స్వీకరించే అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఆగస్టు 21లోగా సీఎక్స్ఎంటీ, వైఎంటీసీ చిప్‌లను తమ ఉత్పత్తుల్లో ఉపయోగించబోమని యాపిల్ స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎంపీలు కోరారు. ఈ రెండు సంస్థలతో ఇప్పటివరకు ఎలాంటి చర్చలు జరిపిందో, సాంకేతిక సమాచారం పంచుకున్నదా అనే వివరాలు వెల్లడించాలని కూడా డిమాండ్ చేశారు. అయితే ఈ లేఖపై యాపిల్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

## పేపర్ లీక్ ముఠాలను ఇక సహించేది లేదు..

పబ్లిక్ పరీక్షల్లో పేపర్ లీకులను అరికట్టే సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేసిన ఆయన.. పేపర్ లీక్ మాఫియాపై ఇక కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలన్నీ పేపర్ లీకుల సమస్యను ఎదుర్కొన్నాయని మోదీ గుర్తుచేశారు. దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. పరీక్షల వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సాంకేతికత వినియోగాన్ని పెంచడం, వేగవంతమైన వ్యవస్థలను అమలు చేయడం, పారదర్శకతను బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొత్త చట్టంతో పేపర్ లీక్ ముఠాలపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## బాధితుల్ని గాలికొదిలేసి.. నిందితుడి కుటుంబానికి పరామర్శనా?: జగన్‌పై లోకేష్ ఆగ్రహం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో బాధితుడి కుటుంబాన్ని విస్మరించి, నిందితుడి కుటుంబ సభ్యులను పరామర్శించడంపై ఆయన మండిపడ్డారు. ఇది పరామర్శ కాదని, నేరపూరిత మనస్తత్వానికి పరాకాష్ట అని లోకేష్ 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. విచక్షణ ఉన్న ఏ నాయకుడైనా రోడ్డు ప్రమాదంలో మరణించిన బీసీ సామాజిక వర్గానికి చెందిన గొర్రెల కాపరి డి. దానయ్య కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలుస్తారని, అయితే జగన్ మాత్రం బాధితులను వదిలి నిందితుల పక్షాన నిలిచారని లోకేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన #PsychoFekuJagan, #YcpCriminalPolitics అనే హ్యాష్‌ట్యాగ్‌లను జత చేశారు. గురువారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన జగన్ మోహన్ రెడ్డి, హిట్ అండ్ రన్ కేసులో సాక్ష్యాలు తారుమారు చేశారన్న ఆరోపణలతో జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును కలిసేందుకు వెళ్లారు. అయితే, ఆయన సాయంత్రం 5 గంటల తర్వాత చేరుకోవడంతో జైలు అధికారులు అనుమతించలేదు.

# జిల్లా కార్యవర్గంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన బీజేపీ నేతలకు ఘన సన్మానం

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : మేడ్చల్ అర్బన్ జిల్లా ఒబిసి మోర్చా అధికార ప్రతినిధిగా ఎన్నికైన గండి రాజు యాదవ్ తో పాటు మేడ్చల్ జిల్లా స్థాయి నాయకులుగా బాధ్యతలు చేపట్టిన మేడ్చల్ జిల్లా ఐటీ సెల్ కోకన్వీనర్ రమేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ఆఫీస్ సెక్రటరీ వసుంధర లను ఘనంగా సన్మానించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో గురువారం మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా



అధ్యక్షుడు జెకె శేఖర్ యాదవ్ తో పాటు జగద్గిరిగుట్ట డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు రాజమణి, బీజేపీ సీనియర్ నాయకురాలు లతా లు పాల్గొని ఘనంగా సన్మానించారు.

అనంతరం మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు జెకె శేఖర్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు రాజమణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్ మండల ప్రవాసి అభ్యాన్ యోజన ఇన్‌చార్జ్ విగ్నేష్ చారి, 280 డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు పున్నా రెడ్డి, డివిజన్ బూత్ అధ్యక్షులు, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాంలీలా మైదానంను మరింత అభివృద్ధి చేస్తాం

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ "శ్రీ రామ్ లీలా మైదానంలో నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటారుకు బిగించడంతో పాటు విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరుతూ గురువారం శ్రీ రాంలీలా మైదానం" నూతన కమిటీ కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ నూతన కమిటీ అధ్యక్షులైన కొట్టే రవి, ప్రధాన కార్యదర్శి అయిన కొత్తకొండ రవిలను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలకు, పండుగలకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న శ్రీ రామ్ లీలా మైదానములను అభివృద్ధి చేసేందుకు కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ధారం సాయికుమార్, మాణిక్య రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మాసిరెడ్డి, శ్రీనివాస్, సెక్రటరీ లక్ష్మణ్, గోవిందప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రావణ్ కుమార్, వీరన్న, భాస్కర్ రెడ్డి, సభ్యులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుండెపాక ప్రభాకర్ నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న యువ నాయకుడు గుండెపాక ప్రభాకర్ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో,సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ప్రభాకర్ విశేష పాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని గుండెపాక ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ఏఐసిసి ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, మానకొండూరు ఎమ్మెల్యే ఎస్సీ సెల్ తెలంగాణ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ ఆగస్టు 6న వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్ డి ఎల్ సి ఇ సెమినార్ హాల్లో ఉంటుంది.ఈ సెమినార్ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రిటైర్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ మహబూబాబాద్ అంబాల అంబరీష మాట్లాడుతూ ఈ ఫోటో ఎగ్జిబిషన్లో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ యొక్క విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమ ప్రస్థానం వరకు సంపూర్ణంగా ఛాయాచిత్రాల ప్రదర్శన కలదు. తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ ఇచ్చిన బావజల వ్యక్తికరణ కోట్లాదిమంది తెలంగాణ ఉద్యమకారులను చైతన్యపరిచింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జయశంకర్ కృషి వల్లనే అందుకు తెలంగాణ పౌర సమాజమంతా రుణపడి ఉంది.పార్నంది రామయ్య సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు, జయశంకర్ వెంట ఆయన ఆలోచనలతో నడిచిన యావత్ ప్రజాసంఘాలు కుల సంఘాలు ఇతర వ్యక్తులు సంస్థలు సమూహాలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ల వెంకన్న,మండల నాయకులు చుంచ బాలయ్య,గుండగాని కృష్ణమూర్తి,జన్ను సారయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,సృజన్ రావు తంగళ్ళపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*** జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం జిల్లాలోని రాజుర వద్ద ఉన్న వాగు కాజ్‌వేను సందర్శించి, నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించి వరద నీటి ఉధృతి, రాకపోకల పరిస్థితి, ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాజ్‌వే వద్ద వరద నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు కాజ్‌వేను దాటకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వరద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో కాజ్‌వే మీదుగా రాకపోకలను నియంత్రించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచే పరిస్థితులు, రహదారులపై వరద నీటి ప్రవాహం, చెరువులు, కుంటలు, వాగుల వద్ద నీటి మట్టం పెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పథకం లో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

*** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు త్వరగా అందించాలని కూడా ఆయన అన్నారు. గురువారం పోచంపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ), మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను భాస్కర్ రావు సందర్శించారు., మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందిస్తున్నారా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, తాగునీటి సౌకర్యం, వంటగది నిర్వహణను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచి, మెనూ అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా అన్ని యూనిఫాంలను సిద్ధం చేసి విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్–2027 ఉచిత కోచింగ్ ను బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలి..

*** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ప్రభుత్వం ప్రతిభావంతులైన బీసీ యువతకు కల్పిస్తున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2027 ఉచిత కోచింగ్ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని, అత్యున్నత సివిల్ సర్వీసుల లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో టీజీ బీసీ స్టడీ సర్కిల్, ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2027 దీర్ఘకాలిక ఉచిత కోచింగ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి పరిపాలనలో ప్రతిభావంతులైన యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కోచింగ్‌ను అందిస్తూ, బీసీ విద్యార్థులకు అండగా నిలుస్తోందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు 2026, ఆగస్టు 24 నుంచి 2027, మే నెల వరకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, బీసీ,ఎస్సి, ఎస్టీ వర్గానికి చెందినవారై ఉండాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 2026 ఆగస్టు 7 వరకు కొనసాగుతుందని, ఆగస్టు 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఆగస్టు 19న ఫలితాలు, ఆగస్టు 21 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆగస్టు 24 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను టీజీ బీసీ స్టడీ సర్కిల్ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించి గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జి. జ్యోతి, డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ గోన శ్రీలత, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి మాధవి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకట్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, టీజీ బీసీ స్టడీ సర్కిల్ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని పరిశీలించిన బీజేపీ నేతలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ విఘ్నేష్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ లు హాజరై జగద్గిరిగుట్ట డివిజన్ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, బీఎల్ఎ 2లతో సమావేశం నిర్వహించారు.అనంతరం వివిధ సమావేశాల్లో పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి , ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గండి రాజు యాదవ్ , ఆఫీస్ సెక్రటరీ వసుంధర , జిల్లా ఐటీ & సోషల్ మీడియా సెల్ కన్వీనర్ రమేష్‌యాదవ్ ,పరశురాం ,ముప్పిడి రవి ,రాజమణి ,లత ,నరసింహ ,నవీన్ ,సాయి ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం

## మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ న్యూ రాజీవ్ గాంధీనగర్, వాంబే కాలనీ లో వాటర్ పైప్ లైన్, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ సమస్యలపై గురువారం మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులకు సూచించి తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు యాదవ్, రాకేష్, మురళి, రవి, బాలు నాయక్, ఆంజనేయులు, శ్రీశైలం, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి వున్నాము



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో కలిసి సిఎం రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా కోరుతామని వారు అన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. స్థానిక 26 వార్డులో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సిసి డ్రైన్ కు గురువారం శంకుస్థాపన చేశారుమ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వార్డులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, వార్డు కౌన్సిలర్ పాలగాని మాధవి కృష్ణ, పిల్లల రమేష్ నాయుడు, డి ఇ ప్రణయ్ రెడ్డి, నాయకులు వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద రెడ్డి, యాట ఉపేందర్, కోడి కృష్ణ, వరుణ్, వార్డు జవాను శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ.. బంగారం, వెండి, నగదు అపహరణ

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. బాధితురాలు గాజుల అంజమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఈ నెల 24 వ తేదిన తన భర్త వైద్య చికిత్స కోసం హైదరాబా ద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా, తిరిగి 29వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉన్నట్లు గుర్తిం చారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బెడ్ రూమ్ లోని బీరువాను పగులగొట్టి అం దులో ఉన్న సుమారు మూడు తులాల బంగారు నల్లపూసల లాజు, రెండు గ్రా ముల బంగారు ముక్కుపుడక, వెండి ఆభరణాలు, రూ.50 వేల నగదు తది తర వస్తువులను గుర్తు తెలియని దుం డగు లు అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి ఘటనపై కేసు నమో దు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలి పారు.

# వ్యవసాయ కూలీల వేతన చట్టం చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : భారతదేశంలో వ్యవసాయ రంగానికి అనుబంధంగా పనిచేస్తున్న పది కోట్ల మంది కూలీలకు సమగ్ర వేతన చట్టం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు.అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం మహబూబాబాద్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమ్మగాని సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో వ్యవసాయ కార్మికులకు చట్టం చేస్తానని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. వ్యవసాయ కూలీల సమగ్ర వేతనం చట్టం చేయాలని ఆగస్టు 3 నుండి 10 వరకు మండల డివిజన్ జిల్లా స్థాయిలో ఆందోళన చేయాలని సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న జిల్లా నాయకులు బూరుగుల మోష, చిత్తారి పాపయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డోర్నకల్, కురవి మండలాల్లోని వివిధ పాఠశాలల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు.మొదటగా డోర్నకల్ మండలం, చిలుకోడు గ్రామ పరిధిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ హై స్కూల్, జూనియర్ కళాశాలలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో, పిల్లల హక్కులను పరిరక్షించడంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. అనంతరం కురవి మండలం,బలపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా బాధితులకు ఎఫ్ఐఆర్ నమోదు నుండి, పోలీసు విచారణ, కోర్టు వాదనల వరకు అన్ని దశల్లో సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని కేటాయించి పూర్తి ఉచిత న్యాయ సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు మేకల శ్రీనివాస్, శేషగిరిరావు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట నియోజకవర్గం లో విజయవంతంగా ఎస్ ఐ ఆర్ పూర్తి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ తొంబై తొమ్మిది శాతం పూర్తయిందని , ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట నియోజకవర్గంలో విజయవంతంగా ఎస్ఐఆర్ ను పూర్తి చేశారని వారు అభినందనలు తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో అటువంటి పరిస్థితి రాకుండా వుండాలని, సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో కమిటీ లు వేసి బిఎల్ ఎలను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డిసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు

# శనివారం జరిగే జిఎం ఆఫీస్ నందు ధర్నా ను విజయవంతం చేయండి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : ఐఎన్టియుసి జాతీయ నాయకులు డాక్టర్ బి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సెక్రెటరీ జనరల్ .జనక్ ప్రసాద్ పిలుపు మేరకు సింగరేణి సంస్థ మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకె కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1 శనివారం సింగరేణి వ్యాప్తంగా జిఎం ఆఫీస్ల ముందు నిర్వహించనున్న ధర్నా ను విజయవంతం చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులకు, కార్యకర్తలకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాగును సింగరేణికే ఇచ్చే విధంగా చూడాలని సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికె వచ్చే విధంగా చూడాలని, ఏరియా వారి గా కాకుండా ప్రతి ఒక్క ఉద్యోగి అన్ని ఏరియాల లోని సమస్యలను మన సమస్యలుగా భావించి భవిష్యత్తులో మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే మనము అందరం కలిసి సమిష్టి కృషితో సింగరేణి బ్లాకులు మనకే వచ్చే విధంగా ఉద్యమించాలి, మనందరి భవిష్యత్తు దాని మీదే ఆధారపడి ఉందని రాబోవు రోజులలో వారసత్వ ఉద్యోగాలు నిలబడాలంటే మన సింగరేణికి బొగ్గు బ్లాకు లు ఎంతో అవసరం అని ఆయన అన్నారు .

# "నా ఓటు – నా హక్కు" పై ఆవాజ్ కమిటీ అవగాహన




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "నా ఓటు - నా హక్కు" నినాదం తో ఎస్. ఐ.అర్ 2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రివి జన్ ) అంశంపై రాజకీయ పార్టీలు, ముస్లిం సామాజిక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఓటు హక్కు పై ప్రజల్లో అవగాహన కల్పించడం,ఓట రు జాబితా లో పేర్ల నమోదు, సవరణ లు, తిరస్కరించిన ఓట్ల పున రుద్ధరణ పై చర్చించారు. ఆవాజ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ అజహరుద్దీన్ మాట్లా డుతూ, ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ మైన హక్కు అని, అర్హులైన వారంతా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసు కుని ప్రజాస్వామ్య పరిరక్షణ లో భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ లు, సామాజిక సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా జరుగుతున్న సంక్షేమ సేవలు సమర్థవంతంగా అందించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ప్రతి అంగన్‌వాడీ టీచర్ పిల్లల పోషకాహార స్థితిని సక్రమంగా అంచనా వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మినీ మీటింగ్ హల్ లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన సీడీపీఓలు, సూపర్‌వైజర్లతో బాల్య వివాహాలు, తీవ్ర లోప పోషణ ఉన్నా పిల్లలు, రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలు, దత్తత, బాల కార్మికులు, అనాథ పిల్లల సంరక్షణ, పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల వారీగా లబ్ధిదారుల వివరాలు, తీవ్రమైన పోషకాహార లోపం , మోస్తరు పోషకాహార లోపం ఉన్న చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు., పిల్లల బరువులను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా గుర్తించిన పిల్లలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లి వైద్యాధికారుల ద్వారా చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సూపర్‌వైజర్ తమ పరిధిలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల పూర్తి సమాచారాన్ని కలిగి ఉండి, వారికి అవసరమైన సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాల నివారణలో చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు , మండల బాలల పరిరక్షణ కమిటీలు చురుకుగా పనిచేసేలా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో శాఖల వారీగా ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సమావేశాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న సఖి కేంద్రాలు , అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్,సీడీపీఓలు శైలజ, వెంకటరమణ, స్వరాజ్యం, నాజీ, అనంతలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సూపర్‌వైజర్లు, ఐసీపీఎస్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

*** జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధి 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ పాఠశాల వయస్సు గల ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అన్నం, ఆకుకూరల పప్పు, సాంబారు, రాగిజావ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు

# అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

*** సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో కల్లూరు, తల్లాడ మండలాలకు సంబంధించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మొత్తం సుమారు 3,500 దరఖాస్తులు అందాయని తెలిపారు.వాటిలో 1,800 ఇందిరమ్మ ఇళ్లకు, 500 వరకు రెవెన్యూ సమస్యలకు, 200 పెన్షన్లకు, ఇతర మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని చెప్పారు. ఇదే విధంగా పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్‌లో 25 వేల దరఖాస్తులు అందగా, వాటిలో 13 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవేనని తెలిపారు. సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 సంవత్సరాలుగా ఉన్న రెవెన్యూ సమస్యలను భూ రీసర్వే ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సర్వే కొనసాగుతోందన్నారు. మరో ఏడాదిన్నరలో రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే పూర్తి చేసి శాశ్వత పరిష్కారం అందిస్తామని చెప్పారు.ధరణి వ్యవస్థలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు విచారణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. పేదల భూములు ఎలా కాజేయబడ్డాయో, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు అన్నీ ప్రజలకు వెల్లడవుతాయని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత యాసంగి లో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని, ప్రతిపక్షాలు అనవసర రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలకు ఆగస్టు 3లోపు తప్పనిసరిగా అందజేసి ఓటు హక్కును పరిరక్షించు కోవాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ ప్రజాదర్బార్‌లో వచ్చిన 25 వేల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ కొనసాగుతోందని, ధరణి వల్ల భూములు కోల్పోయిన రైతులకు భూ భారతి ద్వారా న్యాయం జరుగుతోందని పేర్కొంటూ, సత్తుపల్లి నియోజకవర్గానికి అదనంగా 1,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.రూ.15 కోట్లతో మున్సిపల్ అభివృద్ధి పనులు, సత్తుపల్లిలో రూ.25 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు మున్సిపాలిటీకి అదనంగా రూ.20 కోట్లు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ, కల్లూరు మునిసిపాలిటీ చైర్మన్ మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న రెండు , మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లాస్థాయి, మండల స్థాయిలో విపత్తుల నివారణ కోసం వెంటనే ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, అందులో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, (పోలీస్), మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఉండాలని స్థానిక పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మీడియాకు సమాచారం అందించాలని, గ్రామాలు, పట్టణాలలో పాత భవనాలను గుర్తించాలని శిథిలవస్థలో ఉన్న భవనాల యజమానులకు నోటీస్ ఇచ్చి అవసరమైతే వారిని ఇతర ప్రదేశాలకు తరలించాలని, గ్రామాలు పట్టణాల వారీగా పూర్తి వివరాలను అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, జిల్లాలో ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, కుంటల యొక్క స్థితిగతులను ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు గమనిస్తూ నివేదికలు ప్రతిరోజు ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా పశుసంపద, పంటలు, ప్రజలకు, ఆస్తి, ఇతర నష్టాలు జరగకుండా ముందస్తు పక్క ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నిటిని అందించాలని, పంట మార్పిడి ద్వారా చేస్తున్న లెమన్ గ్రాస్, కూరగాయలు, తదితర పంటల సాగు పై పూర్తిస్థాయిలో నివేదికలు అందించాలన్నారు. వర్షాలు అధికంగా పడితే రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉండాలని, బంధం చెరువు నిజాం చెరువు బతుకమ్మ కుంట తమ పరిధిలో ఉన్నటువంటి అన్ని వాటర్ వనరులను గమనిస్తూ ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు,. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రాత్రికి రాత్రే అధిక వర్షాలు పడే సూచనలు ఉన్నందున మండల స్థాయి లో ప్రత్యేక విపత్తుల నివారణ కమిటీలు ఏర్పాటు చేసుకొని సమావేశాలు నిర్వహించాలని, సమస్యాత్మక చెరువులను, కెనాలను, కాలువలను పర్యటక ప్రదేశాలలో ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని గట్టి భద్రతను నిర్వహించాలని, స్థానిక మండల ప్రజలకు మీడియా వారికి ముందస్తు సమాచారంతో అవగాహన కల్పించాలన్నారు. స్థానిక తహసీల్దారులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ ఇరిగేషన్ పంచాయతీరాజ్ మున్సిపల్ అన్ని విభాగాల వారు సమన్వయంతో కలిసి విపత్తులను ఎదుర్కోవడానికి కోసం సిద్ధంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- **100పడకల ఆసుపత్రి పరిశీలన**
- **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 100పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. కాంట్రాక్టర్ తో మాట్లాడారు. భవన నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చిందని, చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలి

*** మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



జయశంక్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం పట్టణ బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాభ్యాసం, వసతి, భోజనం, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో పరిశుభ్రత లోపించడం, భవనంలో పగుళ్లు, లైటింగ్, పెయింటింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కేజీబీవీలో బాలికలకు తగిన బాత్రూమ్‌లు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు చదువుకు అనుకూలంగా ప్రత్యేక రీడింగ్ హాల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమల మందు పిచికారీ, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలను చేపట్టాలని సూచించారు.

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలో విద్యానగర్ కాలనీ గ్రామం నందు షిరిడి సాయిబాబా దేవాలయం నందు గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు . సాయిబాబా దేవాలయాల నందు ఉదయం నుండే భక్తులతో కిటికిట లాడాయి . ఆలయ అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు , వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర 108 కళాశాలతో అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు . సాయి నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి . జీవితానికి జ్ఞానాన్ని , సరైన మార్గాన్ని చూపించే గురువులను పూజించేందుకు గురు పౌర్ణమి నిర్వహిస్తారని ఆలయ అర్చకులు అన్నారు . అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరుచూరి కృష్ణమోహన్ , సుబ్బారావు , ఈదర నాగేశ్వరరావు , చిగురుపాటి శ్రీనివాస్ , ముక్కామల రాంబాబు , రమేష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు .

# సంక్రాంతి నాటికి పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్గొండ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, అనుముల మండలం, యాచారం గ్రామంలో 39 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ పనులను పరిశీలించారు.నిర్మాణ యంత్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్,ప్రాసెసింగ్ విభాగాలు,పార్కింగ్,ప్రధాన ప్రవేశ ద్వారం తదితర అంశాలను పరిశీలిస్తూ అధికారులను,కంపెనీ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సమస్య లేకుండా ఈ ప్రాసెసింగ్ యూనిట్ కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. అందువల్ల రైతులకు ఈ పరిశ్రమ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పంట కోసిన వెంటనే సమీపంలోనే ప్రాసెసింగ్ సౌకర్యం అందుబాటులో ఉండడం వల్ల రైతులకు రవాణా వ్యయం తగ్గడమే కాకుండా, పంట నాణ్యతను కాపాడుతూ మంచి ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు.నిర్మాణ పనులు వేగవంతం చేసి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా ?, ప్రస్తుతం ఏయే పనులు కొనసాగుతున్నాయి? ప్రాసెసింగ్ యూనిట్, పార్కింగ్ స్థలం, ప్రధాన ప్రవేశ మార్గం, ఇతర మౌలిక వసతుల పనులు ఏ దశలో ఉన్నాయనే విషయాలను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పతంజలి యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ మిల్లుకు అవసరమైన యంత్రాలలో సుమారు 90 శాతం ఇప్పటికే సైట్‌కు చేరుకున్నాయని, సివిల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే హైటెన్షన్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయని, మిగిలిన యంత్రాల ఏర్పాటు, అంతర్గత అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి నాటికి పరిశ్రమను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, రైతులకు త్వరితగతిన సేవలు అందించే విధంగా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, పంట కొనుగోలు విధానం, ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా లభించే సౌకర్యాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.జిల్లా హార్టికల్చర్ అధికారి టి. శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, శాస్త్రవేత్త రాములమ్మ, పతంజలి ప్రతినిధులు సంగని కుమార్, బి యాదగిరి ,బొబ్బిలి వినాయక, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## భూ సర్వేతో రైతుల భూ హక్కులకు భరోసా

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. గోరుకొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్, కోనరావుపేట, జంషెట్‌బేగంపేట రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూ సర్వే గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూ సర్వే ప్రారంభానికి ముందే గ్రామ ప్రజలకు నోటీసులు అందజేసి పూర్తిస్థాయి పారదర్శకతతో సర్వే నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి రైతు, ప్రతి కుటుంబం ఈ ప్రక్రియకు సహకరించాలని కోరారు. భూ సర్వేతో భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు, ఇతరుల పేర్లపై నమోదైన భూములను అసలు యజమానుల పేర్లకు మార్చుకునే అవకాశం లభిస్తుందని వివరించారు. అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు అందజేయడం ద్వారా రైతు భరోసా, రైతు బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందుతాయని చెప్పారు. అలాగే ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, గోరుకొత్తపల్లి తహసీల్దార్, ఎంపీడీవో, ఏడీ సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు చైతన్యం

*** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : మానవ అక్రమ రవాణా నిర్మూలనతో పాటు బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) మల్లీశ్వరి ఆదేశాల మేరకు మొగుళ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) బాలుర గురుకుల పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ), సఖి వన్‌స్టాప్ సెంటర్, పోలీసు శాఖ అధికారులు విద్యార్థులకు పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. డీసీపీయూ పీఓఐసీ రాజకుమారయ్య మాట్లాడుతూ ప్రతి చిన్నారికి రాజ్యాంగం కల్పించిన విద్య, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్య హక్కులను వివరించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, పాఠశాల మానివేత, బాలలపై హింస, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి మాట్లాడుతూ కుటుంబంలోని మహిళలను గౌరవించినట్లే సమాజంలోని ప్రతి మహిళ పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ తిరుపతి 1098 హెల్ప్‌లైన్ సేవల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రమాదంలో ఉన్న పిల్లలు, బాల కార్మికులు, అనాథలు, వేధింపులకు గురైన చిన్నారులు, తప్పిపోయిన పిల్లలకు అత్యవసర సహాయం అందించే విధానాన్ని వివరించి, పిల్లలకు సంబంధించిన సమస్యలు కనిపించిన వెంటనే 1098కు సమాచారం అందించాలని కోరారు.మానవ అక్రమ రవాణా, నకిలీ ఉద్యోగాలు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, తప్పుడు వాగ్దానాల పేరుతో జరిగే మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181, 112, 100, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణదేవి, ఏఎస్ఐ గోపాల్, కానిస్టేబుల్ అరుణ్‌కుమార్, డీహెచ్ఈడబ్ల్యూ మమత, డీసీపీయూ సోషల్ వర్కర్ పి.లింగారావు, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, కానిస్టేబుల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ఘనాపూర్ ఆనకట్టను పరిశీలించిన జిల్లా ఎస్పీ



ప్రజా స్ఫూర్తి, మెదక్ జిల్లా: భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయలలోని ఘనాపూర్ ఆనకట్టను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, వరద నీటిలోకి దిగడం, నీటి ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. నీటి ప్రవాహం పెరిగిన సమయంలో పశువులను వాగులు, కాలువలు, ఇతర నీటి ప్రవాహ ప్రాంతాల వైపు తీసుకెళ్లవద్దని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, పాపన్నపేట పీఎస్ ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

*** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి డి.జి.పి. సి.వి.ఆనంద్, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వర్ష పరిస్థితులు, రక్షణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్ష పరిస్థితుల నేపథ్యంలో జిల్లా స్థాయిలో 24×7 పని చేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో మోహరించి అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు, వాగులు, చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. రాష్ట్ర డి.జి.పి. మాట్లాడుతూ అవసరమైన చోట ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించామని, జిల్లా స్థాయిలో పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేసి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం అత్యవసర సేవల నిమిత్తం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావా సంకల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణీలను గుర్తించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర, జాతీయ విపత్తుల స్పందన దళాల సమన్వయంతో ప్రజారక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ప్రారంభించిన సిపి రష్మీ పెరుమాళ్



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : సిద్దిపేట జిల్లాలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసి ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలతో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు వీలైనంత త్వరగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను మరింత పటిష్టం చేశామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ అవుట్ పోస్టును ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా విలేకరులతో సిపి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. అనంతరం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆమె మొక్కలను నాటారు.తర్వాత పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటుచేసిన నక్సలైట్ల బాంబు పేలుడులో మృతి చెందిన ఎస్సై జాన్ విల్సన్ విగ్రహాన్ని ఆమె పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ అంత తిరిగి పరిశీలించారు. పోలీసులు ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించి ఫిర్యాదులను స్వీకరించాలని సిపి అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ ఎస్.సదానందం, సీఐ కే.శ్రీధర్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి , అక్కన్నపేట ఎస్సై చాతరాజు ప్రశాంత్, కోహెడ ఎస్సై అభిలాష్, కొమరవెల్లి ఎస్ఐ మహేష్ పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆరు తడి పంటలకు వెళ్లాలి

*** జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ఎల్ నినో కారణంగా జిల్లాలో 40% తక్కువ వర్షపాతం నమోదైన దృష్ట్యా రైతులు ఈ వ్యవసాయ సీజన్ లో కంది, పెసర, , సజ్జలు, జొన్నలు వంటి ఆరుతడి పంటలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, దీంతో రైతులకు మేలు కలుగుతుందని,మంచి ఆదాయం వస్తోందని చెప్పారు. అందువల్ల జిల్లాలోని రైతులందరూ ఈ వ్యవసాయ సీజన్లో అరుతడి పంటలు, కూరగాయల పంటల సాగుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నిడమనూరు మండలం, బంకాపురం గ్రామంలో కంది పంట సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కంది పంట సాగు వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో కంది సాగు చేశారని ? పంట వయస్సు ఎంత అని? నల్లరేగడి భూమిలో పంట పరిస్థితి ఎలా ఉందని? ప్రశ్నించారు. దీనికి రైతులు సమాధానమిస్తూ రెండు నెలల క్రితం 15 ఎకరాల్లో కంది సాగు చేశామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణంవర్షపాతం కంటే 40 శాతం తక్కువగా నమోదైందని, ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్ మాత్రమే ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తప్పనిసరిగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలు 90 రోజుల వ్యవధిలో చేతికి వస్తాయని, తక్కువ నీటితో మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఒకవేళ భవిష్యత్తులో నీటి లభ్యత మెరుగుపడితే పరిస్థితులకు అనుగుణంగా ఇతర పంటల సాగును ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం వివిధ రకాల పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ఇస్తున్నది, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కంది, పెసర వంటి పంటలను ఎక్కువగా సాగు చేస్తే రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. అలాగే పండ్ల తోటలు, కూరగాయల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. పంటల్లో కలుపు మొక్కలు పెరిగిన వెంటనే శాస్త్రీయ పద్ధతుల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు అవసరైతే రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి కలుపు నివారణ, పంటల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా యాప్ వినియోగంపై ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఆరుతడి పంటలు సాగు చేస్తామని చెప్పారు. ఆరుతడి పంటలకు సంబంధించి జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజూ సమీక్షించి నివేదిక సమర్పించాలని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి .శేఖర్,ఏ డి ఏ సరిత, ఏ ఈ ఓ మున్నికృష్ణ, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈలు నిషిత, క్రాంతి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, సర్పంచ్ చిన్న వెంకటేశం, వ్యవసాయ అధికారులు, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వృద్ధులకు వర్షం కవర్ల పంపిణీ



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలోని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌లో ఉన్న 40 మంది వృద్ధులకు వర్షంలో తడవకుండా ఉండేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కుర్ర సావిత్రి, దేవయ్య కూతురు కుర్ర ధరణి వర్షం కవర్లను గురువారం అందజేశారు. భారీ వర్షాల నేపథ్యంలో వృద్ధులకు వర్షం కారణంగా ఇబ్బందులు ఎదురవ్వ వద్దని వర్షం కవర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుర్ర ధరణికి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దు

*** ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముస్తాబాద్ మండల పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దని ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎవరైనా ఆపదలో చిక్కుకున్నట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించి, పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్యామ్‌లు, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఎవరూ అక్కడికి వెళ్లరాదని సూచించారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు శాఖ తరపున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ సహకరించాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, నాలాలు, డ్యామ్‌లు, జలపాతాలు (వాటర్ ఫాల్స్) వద్దకు వెళ్లరాదని, చేపల వేట కోసం కూడా వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలన్నారు. స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న లేదా నీట మునిగిన ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా ఇరువైపులా బ్యారికేడ్లు, ప్లాస్టిక్ కోన్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వరద నీటి కారణంగా చెరువులు, కుంటలు నిండి కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఒబీసీ 11వ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: బీసీలంతా ఏకమై మేమెంతో మాకు అంతా అనే డిమాండ్ తో ముందుకెళ్లాలని ఐక్యతతో పోరాటాలు చేసి మనకు రావాల్సిన వాటాను మన హక్కులను మన సంక్షేమాన్ని సాధించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఓబీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు ఏడో తారీఖున బెంగళూరు పట్టణంలో జరిగే ఓ బి సి 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంల ఆవిష్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ ఆగస్టు ఏడో తారీఖున బెంగళూరు పట్టణంలో జాతీయస్థాయిలో ఓబిసి జాతీయ 11వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బీసీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యమంత్రులు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో జనాభాలో 50% ఉన్న బీసీలకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం కల్పించాలని, పార్లమెంటులో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుku బిల్లు పెట్టాలని, కేంద్రం చట్టసభలలో మహిళలకు ఇచ్చే 33% రిజర్వేషన్ లలో బీసీ మహిళలకు కూడా 50% రిజర్వేషన్ కల్పించాలని తదితర అంశాలను తీర్మానించి చర్చించడం జరుగుతుందని చెప్పారు. బీసీలంతా పెద్ద ఎత్తున ఈమహాసభకు తరలి వెళ్లి ఐక్యతను చాటి ప్రభుత్వాలు దిగివచ్చే విధంగా సభను విజయవంతం చేసుకోవాలని , సూర్యాపేట జిల్లా నుండి కూడా పెద్ద ఎత్తున బిసి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు.

# ఆఫీసర్స్ బి కేర్ ఫుల్, సెలవులు రద్దు

* **అదిక వర్షా లతో అప్రమత్తంగా ఉండాలీ**
* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. మండలాల వారిగా అదిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అదిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్ లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ,అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవో లు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు.వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా అధికారులు,ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

**- తగరం సుభాష్ చంద్రబోస్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వలిగొండ రోడ్డు డబల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండకు వేళ్ళే రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా, పనులు మాత్రం నత్త నడకన జరుగుతున్నాయని ఆరోపించారు. రోడ్డంతా గుంతల మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని ఆరోపించారు. డబల్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలన్నారు. లేనిచో బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిద్దిపేట సీపీ

* **పెండింగ్ లో ఉన్న కేసులు రికార్డుల పరిశీలన**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, గురువారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న కమిషనర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ ఒక మొక్కను నాటారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్‌లోని అన్ని రకాల రికార్డులను , ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను నిశితంగా తనిఖీ చేశారు.అనంతరం ఏసీపీ సదానందం కి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు ఎస్సీ/ఎస్టీ, పోక్సో , ఇతర గ్రేవ్ కేసుల దర్యాప్తును నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ పారదర్శకంగా ఉంచాలని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో ఓపికగా మాట్లాడి వారి సమస్యలను వినాలని అధికారులకు సూచించారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వాటికి త్వరగా పరిష్కారం లభించేలా చొరవ చూపాలని స్పష్టం చేశారు. సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా డివిజన్ లోని అన్ని గ్రామాలలో సీసీటీవీ కెమెరాలను అమర్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. సిద్దిపేట పోలీస్ ఉద్యోగమిత్ర పోర్టల్ గురించి అన్ని గ్రామాలలో యువతకు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందంతో పాటు హుస్నాబాద్ సీఐ శ్రీధర్, చేర్యాల సీఐ రమేష్,ఎస్ఐలు మహేష్,లక్ష్మారెడ్డి, ప్రశాంత్ అభిలాష్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూమి స్వాధీనం



లింగాల ఘణపురం / జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్, వారి ఉత్తర్వుల మేరకు లింగాల ఘ ణపురం తహసీల్దార్ అండాలు ఆధ్వ ర్యంలో లింగాల ఘణపురం గ్రామం లో ని ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెం. 453 /99లో ఉన్న 355 చదరపు గజాల ప్రభు త్వ భూమిని పోరెడ్డి ఎల్లారెడ్డి, భారతీ దేవి, సంతోష్ రెడ్డి లు ఆక్రమించినట్లు గుర్తించి, రెవెన్యూ అధికారులు ఆట్టి భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. అధికారులు చట్టపర మైన నిబంధనల ప్రకారం ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

# భూపాలపల్లిని ముంచెత్తిన వానలు

* **పలిమెలలో అత్యధికంగా 155.8 మి.మీ. వర్షపాతం..**
* **కాళేశ్వరం వద్ద ఉప్పొంగుతున్న గోదావరి**
* **మేడిగడ్డ బ్యారేజ్‌కు 74,390 క్యూసెక్కుల వరద.. 85 గేట్లు ఎత్తివేత**
* **రెండు రోజుల పాటు భారీ వర్షా ల హెచ్చరిక.. కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వర్షాలు గురువారం కూడా కొనసాగడంతో జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటలు జలసిరితో నిండిపోగా, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో మహారాష్ట్రలోని ప్రాణహిత నది నుంచి భారీ వరద ప్రవాహం చేరుతుండటంతో కాళేశ్వరం వద్ద గోదావరి నది క్రమంగా ఉద్ధృతమవుతోంది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం నమోదైన వర్షపాతం వివరాల ప్రకారం జిల్లాలో అత్యధికంగా పలిమెల మండలంలో 155.8 మిల్లీమీటర్లు నమోదైంది. ముత్తారం మహదేవ్‌పూర్‌లో 137.8, కాటారంలో 135.8, భూపాలపల్లిలో 114.2, మల్హర్‌రావులో 106.8, మహాదేవ్‌పూర్‌లో 106.4 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. అలాగే టేకుమట్లలో 84.6, ఘన్‌పూర్‌లో 81.4, చిట్యాలలో 61.4, రేగొండలో 59.2, మొగుళ్లపల్లిలో 39.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,082.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, జిల్లా సగటు 98.4 మిల్లీమీటర్లుగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

* **గోదావరి ఉద్ధృతి.. బ్యారేజ్ గేట్లు ఎత్తివేత**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది వరద ఉద్ధృతి పెరగడంతో కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్‌కు 76,690 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, అధికారులు 85 గేట్లను ఎత్తి అదే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వరద పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

* **చంద్రుపల్లి వద్ద రాకపోకలు బంద్**

మహాదేవ్‌పూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామం వద్ద కల్వర్ట్‌పై వరద నీరు ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండల కేంద్రంలో భారీ చెట్టు విరిగి రేకుల షెడ్డు మీద పడటంతో అది పూర్తిగా ధ్వంసమైంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. జిల్లాలో పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు.

* **మరో రెండు రోజులు భారీ వర్షా లు**

వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ, అవసరం లేకుండా ఎవరూ బయటకు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, బయటకు వచ్చినా పూర్తి జాగ్రత్తలు పాటించాలని కోరారు.

* **వాగులు, వంకల వద్దకు వెళ్లొద్దు**

వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల వద్దకు వెళ్లకూడదని, వరద నీరు ప్రవహిస్తున్న రహదారులపై ప్రయాణాలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేస్తూ బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక అప్రమత్తతతో ఉండాలని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

* **24 గంటల కంట్రోల్ రూమ్**

వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్‌లో 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 90306 32608 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించి అప్రమత్తంగా ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# వరద బాధిత నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

* **డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భుక్య నవీన్ డిమాండ్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని గొర్లవేడు తండాకు చెందిన నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, బాధిత కుటుంబానికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భుక్య నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుగులోతు సంతోష్ కుటుంబం నివసిస్తున్న ఇంటిలోకి వరద నీరు చేరడంతో కుటుంబ సభ్యులు దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.నిరుపేదలకు సురక్షితమైన నివాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఆయన, అర్హులైన పేద కుటుంబాలు ఇప్పటికీ పక్కా ఇళ్లకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. అధికారులు వెంటనే బాధిత కుటుంబాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి, ఇందిరమ్మ గృహ పథకం కింద ఇల్లు మంజూరు చేయడంతో పాటు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భుక్య నవీన్ హెచ్చరించారు.

# సీనియర్ సిటిజన్స్ సేవలు అభినందనీయం

* **గరిమెళ్ళపాడు సర్పంచ్ రాము**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండల పరిధిలో గల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ సెక్రటరీ సురేష్ కుమార్ మిత్రులు ఎస్ రఘురాం , లలిత ఆర్థిక సహకారంతో గరిమెళ్ళపాడు, చంద్రుకుంట ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన పేద పిల్లలకు 75 మంది విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్, షార్పనర్స్, అంగన్వాడీ పిల్లలకు పలకలు, బలపాలు సుమారు పదివేల రూపాయల విలువగల మెటీరియల్ ను సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గరిమెళ్ళ పాడు సర్పంచ్ రాము చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా గరిమెళ్ళపాడు పాఠశాలలో బూట్లు, బ్యాగులు, ఐడి కార్డ్స్ ,టైలు అందజేయడం జరిగిందని సర్పంచ్ వారిని అభినందిస్తూ,, పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి రావాలని ఆయన చిన్నారులను ఆశీర్వదించారు . సంఘ సెక్రటరీ సురేష్ కుమార్ , సంఘ సభ్యులు అజినానందం ,జోసెఫ్ , పాఠశాలల హెచ్ఎం లు సీతారాములు, కిరణ్మయి , స్థానిక పంచాయతీ సిబ్బంది , సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .



# అప్రమత్తంగా ఉండండి

* **అత్యవసర సమయంలో అధికార యంత్రాంగాన్ని సంప్రదించండి**
* **ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దు:జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి:జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టు ప్రాంతాన్ని, మత్తడి వాగు ప్రాజెక్ట్ ను ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వేళ ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో గత 24 గంటల్లో సగటున 60 మి.మీ వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా ఇచ్చోడ, బజార్‌హత్నూర్ పరిధిలో 10 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షం కురిసిందని తెలిపారు. మత్తడి వాగు ప్రాజెక్టు వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో దిగువ ప్రాంత ప్రజలను ముందస్తుగానే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. వాగులు, చెక్ డ్యామ్‌ల వద్ద పొంగిపొర్లుతున్న లోలైన్ కాజ్‌వేల వద్ద ప్రమాదాలు జరగకుండా గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసుల భాగస్వామ్యంతో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పారు. వర్షాల వేళ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, ప్రాజెక్టుల వద్దకు చేపల వేటకు వెళ్లడం గానీ, యువత ప్రమాదకర రీతిలో 'రీల్స్' చేయడం గానీ చేయకూడదని, అలాంటి చర్యలపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయతీల్లో చాటింపు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాతపడిపోయిన, మట్టిగోడలు కలిగిన ప్రమాదకర ఇళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి, వారిని బంధువుల ఇళ్లకు లేదా పంచాయతీల్లో ఏర్పాటు చేసే తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 12 గంటల పాటు జిల్లా రెడ్ జోన్ పరిధిలోనే ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1939 లేదా 100 నంబర్‌కు సంప్రదించాలని, జిల్లా యంత్రాంగం నిరంతరం సహాయక చర్యలకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఈ పర్యటనలో తాంసి, తలమడుగు తహసీల్దార్లు గణేష్, రాజ్ మోహన్, నీటి పారుదల శాఖ అధికారులు ఈఈ నరేష్, డిఈఈ శ్రీనివాస్ రావు, ఏఈఈ హరీష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

* **ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బాధితుల పరామర్శ**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై దుకాణము ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వస్వం కోల్పోయిన ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన రంగా శ్రవణ్ కుమార్ కర్నాటి ఎల్లయ్య లకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చెరొక లక్ష రూపాయల ఆర్థిక సాయం గురువారం చెరువుగట్టులో అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను పరామర్శించి భరోసాను కల్పించారు ధైర్యం కోల్పోవద్దని తిరిగి అందరి సహకారంతో కష్టపడి యధాతద స్థితికి రావాలని దీనికి ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు. అలాగే దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పానుగంటి మల్లయ్యలు 20 వేలు రూపాయలు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రేపాల భద్రాద్రి, పదివేల రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండే మల్లికార్జున్, కోశాధికారి రేణిగుంట గణేష్ గుప్తా, ఆర్గనైజేషన్ సెక్రటరీ యి రుకుల రామకృష్ణ, కోఆర్డినేట్ చైర్మన్ చింతల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి గుండా నాగరాజు, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు పాల్గొంటి మల్లయ్య, చెరువుగట్టు చైర్మన్ డైరెక్టర్లు ఇడుపుల సంపత్, వీరవెల్లి రఘునాథ్,సూర్యపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు,రాష్ట్ర మహాసభ కార్యదర్శి మా సిటీ అనంతరాములు,రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తేలుకుంట్ల జానయ్య, రాజకీయ కమిటీ కార్యదర్శి నల్గొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు ధారా యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు బెల్ట్ వెంకటేశ్వర్లు,కనగల్ మండలం కమిటీ అధ్యక్షులు కొత్త మాస్ ప్రభాకర్,నార్కట్పల్లి మండలాధ్యక్షుడు రవీందర్ గుప్తా, వాసవి సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య, దేవరకొండ నకిరేకల్ నార్కట్పల్లి చిట్యాల మండలాల నుండి విచ్చేసిన ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# భారీ వర్షా లపై అప్రమత్తంగా ఉండాలి

* **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



జనగామ, ప్రజాస్ఫూర్తి : రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యం త్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం హైద రాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖలతో వర్ష పరిస్థితులు, చేపట్టాల్సిన చర్యల పై స మీక్షించారు. జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. 24 ×7 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయ డం, ఎస్‌డీఆర్ఎఫ్,ఎన్‌డీఆర్ఎఫ్ బృం దాలను సిద్ధంగా ఉంచడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల కు తరలించడం, జలాశయాలు,రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. "జీరో క్యాజు వాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమ న్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి.ఆనంద్, డీ సీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు గ్రంథాలయం అందని ద్రాక్షేనా..?

* **బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్**




హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ గ్రంథాలయం సంవత్సరాలు గడిచిన పూర్తి కావడం లేదని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, వచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు.హుస్నాబాద్ మున్సిపాలిటీలో గ్రంథాలయం ను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు హయాంలో ఎంపీడీవో కఆఫీస్ వెనుక భాగంలో నూతన గ్రంథాలయం నిర్మించేందుకు స్థలం, 50 లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగింది. ఈ నిధులతో పూర్తి స్థాయిలో నిర్మాణం జరగక అసంపూర్తిగా ఉన్నది. టాయిలెట్లు ,ఫెన్సింగ్ ఫర్నిచర్ ,కరెంటు వైరింగ్ కొరకు గతంలో రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇక్కడికి వచ్చినప్పుడు అఖిలపక్ష పార్టీలు ఇంకా 30 లక్షల రూపాయల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరడం జరిగింది. మొన్నటి వరకు ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపూర్తిగా ఉన్న గ్రంథాలయం కు 30 లక్షల రూపాయల నిధులు వచ్చాయని చెప్పారు ఇంకా అద్దె భవనంలోనే కొనసాగుతుంది రిటైర్డ్ విశ్రాంత భవనంలో కొనసాగుతున్న తాత్కాలిక గ్రంథాలయం లోకి చదువుకొనటానికి వచ్చిన విద్యార్థుల పట్ల. ఆసహనం వ్యక్తం చేస్తున్నట్లు పలువురు బాధపడుతున్నారు.వాస్తవనికి సంవత్సరంలోపే కొత్త గ్రంథాలయ భవనం నిర్మిస్తామని చెప్పి గతంలో రిటైర్డ్ విశ్రాంత భవనంలోకి తాత్కాలికంగా గ్రంథాలయమును తీసుకుని రావడం జరిగింది. వందల కోట్ల అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడే నూతన భవనం అందుబాటులోకి ఎప్పుడు తెస్తారని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నావని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు డేగల వెంకటేష్, వేల్పుల రాజు ఎలగందుల శంకర్ మారపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కారాగారాన్ని పరిశీలించిన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానస




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : జిల్లా కారాగారాన్ని జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవి మానస సందర్శించి జైలు పరిసరాలు, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అండర్ ట్రయల్ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులైన పేద అండర్ ట్రయల్ ఖైదీలు తప్పనిసరిగా జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి అర్హుడికి రాజ్యాంగబద్ధంగా ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని, న్యాయవాది నియామకం, న్యాయ సలహా తదితర సేవలు డీఎల్ఎస్ఏ ద్వారా ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు. ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు, న్యాయం అందరికీ చేరువ చేయడమే న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లా కారాగార సూపరింటెండెంట్ శ్రీధర్ జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం వైఎస్ఆర్ నగర్ ప్రధాన దారిలో రూ. 200 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకాడమిక్ బ్లాక్‌లు, డార్మిటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం రఘునాథపాలెం మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాలుర) గురుకుల పాఠశాల/కళాశాల భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు




కూకట్‌పల్లి, ప్రజాస్ఫూర్తి : సేవా కార్యక్రమాలే నిజమైన సంబరాలు అనే సందేశాన్ని చాటుతూ, పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదిన వేడుకలను ఆడంబరంగా కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించడం ద్వారా లయన్స్ క్లబ్ సభ్యులు తమ సేవా భావాన్ని మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని ఆల్విన్ కాలనీలో ఉన్న శ్రీ రాజేశ్వరి వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రమ వాసుల కోసం ప్రత్యేకంగా ఉదయం అల్పాహారం, రాత్రి భోజనాలను ఏర్పాటు చేశారు. వృద్ధులతో ఆప్యాయంగా మమేకమైన క్లబ్ సభ్యులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రేమతో ఆతిథ్యం అందించారు. ఆశ్రమ వాసులతో కలిసి గడుపుతూ వారికి ఆనందాన్ని పంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ లయన్ ఘట్టమనేని బాబురావు లయన్స్ ఉద్యమంలో ఎన్నో సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ, సేవా కార్యక్రమాలకు ఆదర్శప్రాయమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడారు. సమాజ సేవకు ఆయన చూపిన అంకితభావం, సేవా దృక్పథం తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "మీరు అందించిన సేవా స్ఫూర్తితో మేము భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత చేరువ కావాలని ఆశిస్తున్నాము. మీ ఆశీస్సులు, మార్గదర్శనం ఎల్లప్పుడూ మాకు అందాలని కోరుకుంటున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి సభ్యులు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి అధ్యక్షుడు లయన్ వెంకటరెడ్డి, కార్యదర్శి లయన్ శ్రీనివాసరెడ్డి, కోశాధికారి లయన్ శ్రీనివాసరెడ్డి, లయన్ రాజేశ్వరితో పాటు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జన్మదిన వేడుకలను సామాజిక సేవతో అనుసంధానం చేయడం ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి మరోసారి తన సేవా తత్వాన్ని చాటిచెప్పింది. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు నింపుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం అక్కడి ఆశ్రమవాసులను హర్షింపజేయగా, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది. లయన్ ఘట్టమనేని బాబురావు కి లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్‌పల్లి తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని, మరెన్నో సంవత్సరాలు సమాజ సేవలో విశిష్ట సేవలు అందించాలని సభ్యులు ఆకాంక్షించారు.

# రామన్నగూడెం తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

* **లంబాడా మహిళలతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే గండ్ర**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం రామన్నగూడెం తండాలో గురువారం తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆయన, లంబాడా సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయని అన్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించే తీజ్ పండుగ ఆనందోత్సాహాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం లంబాడా మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లంబాడా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధర్ థెరిస్సా నిరాశ్రయుల ఆశ్రయ గృహాన్ని సందర్శించిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : మధర్ థెరిస్సా నిరాశ్రయుల ఆశ్రయ గృహాన్ని డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ఆశ్రయితలతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రయ గృహంలో కల్పిస్తున్న వసతులను పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడి ఆశ్రయితలకు అవసరమైన సేవలు మరింత మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అమలులో ఉన్న వివిధ పథకాలు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు నాల్సా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయ గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశానికి జర్నలిస్టులను అనుమతించకపోవడంపై పలు విమర్శలు




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులను అనుమతించకపోవడం చర్చనీయాంశంగా మారింది. పట్టణ ప్రజల సమస్యలను అభివృద్ధి పై మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ లు చర్చించే వేదిక మెదక్ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం అలాంటి సమావేశానికి మెదక్ అనుమతించకపోవడం పై పలు అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ సమావేశం అంత రహస్యం ఏముందనే చర్చ పట్టణ ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. గురువారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో జరుగు సమావేశానికి కవరేజ్ వచ్చిన జర్నలిస్టులను లోపలికి అనుమతించకపోవడం పలువురు జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఏ మున్సిపల్ సమావేశం జరిగానా, దానికి సంబంధించిన ఎజెండా ప్రతిని ముందే మీడియాకు అందించడం ఆనవాయితీగా వస్తోంది. వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజాప్రతినిధులు లేవనెత్తే అంశాలు, కౌన్సిల్ తీసుకునే నిర్ణయాలు మీడియా ద్వారానే ప్రజలకు తెలియాల్సి ఉంటుంది. కానీ, ఉన్నపళంగా ఈ సమావేశానికి మీడియాకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ జీవో ప్రకారం మీడియాను అనుమతించడం లేదని అధికారులు చెబుతున్న వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏ ఇతర మున్సిపాలిటీలో లేని జీవో, ఒక్క మెదక్ మున్సిపాలిటీకే ఎలా వర్తిస్తుందని కౌన్సిలర్లు, స్థానికులు నిలదీస్తున్నారు. ప్రజలకు తెలియకూడని రహస్య చర్చలు, నిర్ణయాలు ఏమున్నాయని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద



సున్నిపెంట సర్కిల్ : కృష్ణా నది ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి 79,403 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 824.80 అడుగులు.. నీటి నిల్వ 44.6090 టీఎంసీలుగా నమోదయింది. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేదు. జూరాలకు పెరుగుతున్న ప్రవాహం.. వరద ఉధృతితో జూరాల జలాశయం కళకళలాడుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి మూడు రోజులుగా దిగువకు కృష్ణా జలాలు విడుదల చేస్తుండటంతో జూరాలలో క్రమేపీ మట్టం పెరుగుతోంది. జూరాల ఇన్‌ఫ్లో గురువారం ఉదయం 80వేల క్యూసెక్కులుగా నమోదైంది. జలవిద్యుత్ ఉత్పత్తితో 47వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. 10 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీరు విడుదల చేశారు.

# తెలంగాణలో కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్.. వేలాదిగా పేరుకుపోయిన దరఖాస్తులు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్ఆర్‌సీ) జారీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. దరఖాస్తు చేసుకున్న రెండు పనిదినాల్లోనే ధ్రువీకరణ పత్రం అందజేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో గడువు పాటించకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో పడ్డాయి. ఈ పథకం ప్రారంభమైన జులై 27 నుంచి బుధవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా 50 వేలకు పైగా దరఖాస్తులు అందాయి. తొలిరోజే దరఖాస్తు చేసుకున్న వారికి సైతం ఇప్పటివరకు సర్టిఫికెట్లు అందకపోవడంతో, వారు నిత్యం మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత నెల 25న విడుదల చేసిన జీవో 172 నిబంధనల ప్రకారం, దరఖాస్తు అందిన రెండు పనిదినాల్లోగా సంబంధిత తహశీల్దార్లు వాటిని పరిశీలించి సర్టిఫికెట్లను జారీ చేయాలి.

# అత్యంత భారీ వర్షం.. ఉమ్మడి ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్



హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఇవాళ రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు జగిత్యాల జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉమ్మడి నిజామాబాద్‌తో పాటు రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని.. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ తో పాటు హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపిన వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.



# ఓ ఛానల్లో యాంకర్..

ఇప్పుడు సొంతంగా ఐల్యాండ్, కోట్ల ఆస్తి ఉన్న హీరోయిన్ ఆమె. ఆ హీరోయిన్ మరెవరో కాదండి. జాక్వెలిన్ ఫెర్నాండెజ్. జాక్వెలిన్ తండ్రి శ్రీలంకకు చెందినవారు. తల్లి మలేషియా. ఆమె బహ్రెయిన్‌లోని మనామాలో జన్మించారు. చిన్నప్పటి నుంచే విభిన్న సంస్కృతి, సంప్రదాయల మధ్య పెరిగింది. అక్కడ ఆమె టెలివిజన్ రిపోర్టర్‌గా, లంక బిజినెస్ రిపోర్ట్ షోకు యాంకర్‌గా పనిచేసింది. 2006లో లాస్ ఏంజిలెస్‌లో జరిగిన మిస్ యూని వర్స్ పోటీలో తన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మిస్ యూనివర్స్ శ్రీలంక కిరీటాన్ని గెలుచుకుంది. ఆ తర్వాత 2009లో సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో వచ్చిన అలాడిన్ అనే ఫాంటసీ డ్రామాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఫస్ట్ మూవీతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమె ఐఫా స్టార్ డెబ్యూ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుంది. 2011లో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ మర్డర్ 2 మూవీతో ఆమె కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. హౌస్‌ఫుల్ 2, రేస్ 2, కిక్ వంటి చిత్రాలతో హిట్లు అందుకుంది. జాక్వెలిన్ ఎక్కువగా స్పెషల్ పాటలతో ఫేమస్ అయ్యింది. అలాగే శ్రీలంకలో సొంతంగా ద్వీపం కొనుగోలు చేసిందట. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. ముంబైలో జాక్వెలిన్‌కు 5 బిహెచ్‌కె అపార్ట్‌మెంట్ కూడా ఉందని టాక్. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ 2009లో అల్లాదీన్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కెరీర్ బిగినింగ్ లో ఓ టీవీ ఛానెల్‌లో యాంకర్‌గా చేసింది. హౌస్‌ఫుల్, మర్డర్ 2, కిక్, రేస్ 2తో సహా 35కి పైగా చిత్రాలలో నటించింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తన గ్లామరస్ ఫొటోలతో ప్రేక్షకులను కవ్విస్తుంది. రకరకాల ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది.



# పదేళ్ల సినీ ప్రయాణం

సోలో హీరోగా పదేళ్ల విజయవంతమైన సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు విజయ్ దేవరకొండ. సోలో హీరోగా ఆయన నటించిన తొలి చిత్రం 'పెళ్లిచూపులు' విడుదలై పదేళ్లవుతున్నది. 2016 ఆగస్ట్ 29 న విడుదలైన ఈ సినిమా ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ దశాబ్ద కాలంలో టాలీవుడ్ అగ్ర కథానాయకుల్లో ఒకరిగా ఎదిగారు విజయ్ దేవరకొండ. తనదైన స్టైల్, ఛరిష్మాతో యువతలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. టాక్సీవాలా, అర్జున్‌రెడ్డి, గీత గోవిందం, డియర్ కామ్రేడ్, ఖుషి, కింగ్డమ్ వంటి చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. హీరోగా రాణిస్తూనే 'ది దేవరకొండ ఫౌండేషన్'తో సేవా కార్యక్రమాల్ని చేపడుతూ అందరి మన్ననలందుకుంటున్నారు. ఇటీవలే మహబూబ్‌నగర్ జిల్లాలో 180 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించి సేవా భావాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'రణబాలి' 'రౌడీ జనార్ధన' భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. దర్శకుడు శౌర్యవ్‌తో కూడా ఓ సినిమా ఖరారైన విషయం తెలిసిందే. ఇందులో పలువురు హాలీవుడ్ సాంకేతిక నిపుణులు పనిచేస్తుండటం విశేషం.

# 'రాకా'లో అతిథి పాత్ర?



అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ 'రాకా' తాలూకు ఆసక్తికరమైన అప్‌డేట్ బయటికొచ్చింది. ఇందులో బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నారని తెలిసింది. అట్లీ దర్శకత్వంలో షారుఖ్‌ఖాన్ చేసిన 'జవాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో అట్లీ కోరిక మేరకు 'రాకా'లో అతిథి పాత్రలో నటించేందుకు షారుఖ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని ముంబయి ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఇదేగనుక నిజమైతే ఈ సినిమాకు మరింత హైప్ రావడం ఖాయమని అభిమానులు అనుకుంటున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. వెయ్యి కోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. తొలిభాగం హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండ్‌లో, రెండో భాగం ఫ్యూచరిస్టిక్ వరల్డ్‌లో కొనసాగుతుందని చెబుతున్నారు. ఈ చిత్రంలో దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. మరో నాయికగా మృణాల్ ఠాకూర్ పేరు కూడా వినిపిస్తున్నది.

# పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న.. త్రీ ఓ క్లాక్...

- ఈషా రామ ప్రియ ఎంటర్టైన్మెంట్... చందు, నిర్మల బ్యానర్ పై వస్తున్న సినిమా...
- సుకుమార్ రెడ్డి పుష్ప జంటగా వస్తున్న తొలి సినిమా...
- నూతన దర్శకుడు మేడిపల్లి అఖిల్... అసిస్టెంట్ డైరెక్టర్ గా ఆఫ్రిన్ నూతన పరిచయం..
- కబీర్ రఫీ సంగీతం, కడారి శ్రీనివాస్ సాహిత్యం ఈ సినిమాకు ఓ మంచి క్రియేషన్ తీసుకురానుంది..
- మీడియా సమావేశంలో డైరెక్టర్ అఖిల్ వెల్లడి...




ఈషా రామ ప్రియ ఎంటర్ టైన్మెంట్ చందు నిర్మల ప్రజెంట్ బ్యానర్ మీద తెరకెక్కుతున్న చిత్రం "త్రీ ఓ క్లాక్..." ఈ సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించి పూజా కార్యక్రమాలు ఫిలింనగర్లో ఘనంగా జరిగాయి. ఈ సినిమాకు డైరెక్టర్గా పరిచయం అవుతున్న మేడిపల్లి అఖిల్ ఒక నూతన కథ అంశంతో దొరక ఎక్కుతున్న చిత్రం ప్రేక్షకులందరికీ మంచి ఫీల్ ని తెస్తుందని ఇది తనకు మొదటి చిత్రమని చాలా కసితో తీస్తున్నానని చెప్పారు. నిర్మాత దరువు మరియు సందీప్ తల్లారి మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు చాలా పవర్ఫుల్ గా ఉన్నాయి అంటూ త్రీ ఓ క్లాక్ అనే సినిమా ఒక మంచి ఫీల్ గుడ్ కద అంశంతో ముందుకు వస్తుందని అందుకని ఈ సినిమాకు ప్రొడ్యూస్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలియజేశారు. ఇక ఏ సినిమాకు సంబంధించి డిఓపి సందీప్ తిరుమల ఎడిటర్ మహేష్ మరియు రాజు అసిస్టెంట్ డైరెక్టర్ గా ఆఫ్రిన్... పనిచేస్తుండగా ఏ సినిమాలో హీరో సుకుమార్ రెడ్డి తనకు ఇది మొదటి సినిమా అంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా పరిచయమవుతున్న పుష్ప.. తనకు ఇది మొదటి చిత్రం అందులో ఈ కథాంశం తనకు బాగా నచ్చింది అంటూ ఎంతో సంతోషంగా ఈ సినిమా చేయడం ఉంది అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు... ఇక త్రీ ఓ క్లాక్ సినిమాకు సంబంధించి సంగీతం దర్శకత్వం వహిస్తున్న కబీర్ రఫీ మంచి బానిలు అందిస్తున్నానని గతంలో తాను ఎన్నో సినిమాలకు సంగీత దర్శకత్వం అందించానని ఈ సినిమా నూతన కథాంశంతో ఉంది కాబట్టి పాటలు కూడా బాగా వస్తున్నాయి అంటూ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.. ఇక ఈ సినిమాకు సింగిల్ కాంట్ రైటర్ గా కడారి శ్రీనివాస్ (పాటల సిరి) సాహిత్యాన్ని అందిస్తున్న ఏ సినిమా పూజారి కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో షూటింగ్ ప్రారంభించుకుంటుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆల్ ఇండియా రేడియో జాకీ, సినిమా దర్శకుడు దీన బాంధవ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గారాల తనయ సంపూర్ణ

వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.